క్లుప్తంగా

మౌలిక వసతులు కల్పించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు

భువనగిరి రూరల్ : భువనగిరిలో నిర్మించిన డ బుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీలో మౌలిక వస తులు కల్పించాలని కోరుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు మంగళవారం తహ సీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ అంజి రెడ్డికి వినతిప త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగూరి సుధాకర్, పొట్ట సత్యం, వరిగే శంకర్, కాల్వేరు శివశంకర్, భామిని మంజుల, శ్రీదేవి, రేవతి, తాద్య, భద్రి, రచ్చ సాయి, బాస్కర్, అజార్, రోహిని, రవి, ఉప్పలంచి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మోత్కూరు: ఈ నెల 21 నుంచి 24 వరకు జర గనున్న మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటే శ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబం ధించిన కరపత్రాన్ని సోమవారం ఆలయ క మిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమం లో ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డి, ము న్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సి ంహ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సోలిపురం చం ద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ వెంకటే శ్వర్లు, కోశాధికారి అమనగంటి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, గుండా మల్లేశం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న ఈరసరపు యాదగిరి

గుండాల: మండలంలోని వెల్మజాల గ్రామం లో పునర్నిర్మిస్తున్న శివాలయానికి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ శోభ దంపతులు రూ. 1,21,000లను సోమ వారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశా రు. కార్యక్రమంలో దాస ప్రసాద్, సంగి వేణు గోపాల్, నరసింహారెడ్డి, రామ చంద్రయ్య, మాధవరెడ్డి, బాలమల్లు, నాగరాజు ఉన్నారు.

బండి సంజయ్‌కు సన్మానం

భువనగిరి : కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకా రం చేసిన బండి సంజయ్‌ను సోమవారం హై దరాబాద్‌లోని ఆయన నివాసంలో పట్టణా నికి చెందిన పలువురు బీజేపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంల పడ మటి జగన్‌మో హన్‌రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, పాపయ్యగౌడ్, నర్సింహ రెడ్డి, మైపాల్, పిట్టల శ్రీను, రాములు, లింగస్వామి ఉన్నారు.

కోళ్ల కమలమ్మకు నివాళి

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలే రు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెం దిన కోళ్లకిషన్ సతీమణి కమలమ్మ అనారోగ్యం తో మృతి చెందింది. సీపీఐ జిల్లా కార్యవర్గ స భ్యులు చెక్క వెంకటేష్ సోమవారం కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పి ం చారు. ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్, కృపా నంద్, దయానంద్, నరేష్, రవి, పరశురాము లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ, కరాటేలో విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ : భువనగిరి పట్టణ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టైగర్స్ కుంగ్‌ఫూ కరాటే వేసవి శిక్షణ తరగతుల్లో మం డలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు సోమవారం బెల్టులను ప్రదానం చేశారు. విద్యార్థులను కోచ్‌లు శ్రీనివాస్, శివ, అనిల్ అభినందించారు.

బ్యాగుల అందజేత

భువనగిరిటౌన్ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృ ష్ణ జన్మదినం సందర్భంగా సోమవారం పలువురు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పం పిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, చంద్రశేఖర్, ప్రభా కర్, సోమశేఖర, కరుణాసాగర్ పాల్గొన్నారు.

యోగా దినోత్సవం

బీబీనగర్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సోమవారం ఎయిమ్స్ డాక్టర్లు నీలోజ, సరోజ, ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డాక్టర్ వం దన, నీజర, బీబీఎన్ వర్గీస్, గోవిందరావు, మహేశ్వర్, లక్కిరెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ, రావీ చౌహాన్ పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్లలో వసతులు కరువు

- పనులు పూర్తి కాకముందే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- విద్యుత్, తాగునీటి సదుపాయాలు లేక ఇబ్బందులు
- సొంతంగా వసతులు ఏర్పాటు చేసుకుంటున్న లబ్ధిదారులు



డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ



తాగునీటి కోసం కాలనీవాసులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న పైప్‌లైన్

ఆత్మకూరు(ఎం): ఇల్లులేని నిరుపేదలకు సొంతిం టి కలను సాకరం చేసేందుకు గత ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో వసతు లు కరువయ్యాయి. ఆత్మకూరు(ఎం) మండలం లోని ఉప్పలపహాడ్‌లో రూ. 2.26కోట్లతో చేపట్టిన 45 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2018లో అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 2023లో 43మంది లబ్ధిదారులకు ఈ ఇళ్లను పంపిణీ చేశారు. డబుల్ ఇళ్ల సముదాయంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీరు సౌకర్యం కల్పించకకుండానే పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతు న్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మం చినీటి వసతి కోసం లక్షలు వెచ్చించి నిర్మాణం చేసిన మిషన్ భగీరథ రక్షిత మంచినీటి ట్యాంక్‌కు నీటి సరఫరా లేక ప్రస్తుతం నిరుపయోగంగా ఉం ది. మౌలిక సదుపాయాల లేకపోవడంతో ఇళ్లలో నివసించలేకపోతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసౌకర్యాల నడుమ ఉండలేక..

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో తాగునీరు, విద్యుత్ సప్లై, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లాంటి పనులను ఎక్కడికక్కడే పెండింగ్‌లో పెట్టారు. అసౌకర్యాల నడుమ ఇళ్లలో ఉండలేక లబ్ధిదారులే సొంతంగా నగదు సమకూ ర్చుకుని వసతులు ఏర్పాటు చేసుకుంటున్నారు. తాగునీటి కోసం సమీపంలోని తాగునీటి పైపులైన్ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేసుకుని నీటి సమస్యను పరిష్కరించుకున్నారు. ఇళ్ల సముదాయంలో వీధి దీపాలను కూడా వేయక పోవడంతో సొంతం వీధి దీపాలను ఏర్పాటు చేసుకున్నామని వసతులు కల్పి ం చాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధు లకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధి కారు లు, ప్రజాప్రతినిధులు స్పందించి వసతులను కల్పిం చాలని డబుల్ ఇళ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో నీటి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు చెప్పిన పట్టిం చుకోవడం లేదు. ఇంటికి కొంత డబ్బు పోగు చేసి తాత్కాలికంగా మేమే పైప్‌లైన్ వేసుకున్నాం. గేట్ వాల్వ్‌లు ఏర్పాటు చేసుకుని మంచినీళ్లు పట్టుకుంటున్నాం.

– తాల్లపెల్లి జయమ్మ

వసతులు కల్పించాలి



డబుల్ బెడ్ రూమ్‌ల కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయ లేదు. రాత్రయితే భయం..భయంగా గడపాల్సి వస్తోంది. అసౌకర్యాల నడుమ ఇళ్లలో ఉండలేకపోతున్నామని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేదు. ఇప్పటికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో వసతులు కల్పించాలని కోరుతున్నాం.

– ఆకుల సుజాత

ఆర్‌ఎంపీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు వంగ శ్రీనువాస్

ఆత్మకూరు(ఎం): ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరిం చాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ వంగ శ్రీనివాస్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి ఆర్ఎంపీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఇరవై నాలుగు గంటలు ప్రజల ఆరోగ్య సేవనే పరమావధిగాపెట్టుకుని పని చేస్తున్న ఆర్ఎం పీలను నేషనల్ మెడికల్ కౌన్సిల్, స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరిట దాడులు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్లినిక్‌లు సీజ్ చేయడమే కాకుండా ఆర్ ఎంపీలపై కేసులు పెట్టారన్నారు. గ్రామీణ వైద్యుల కుటుంబాలకు ఎటువంటి నష్టం జరిగినా ప్రభు త్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభు త్వం ఇప్పటికైనా స్పందించి ఆర్ఎంపీ డాక్టర్లపై పెట్టిన కేసులు ఎత్తివేసి గుర్తింపుకార్డులు అందచే యాలన్నారు. కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ అం బటి రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బీఎల్ నారాయణ, మండల కోశాధికారి గడ్డం అశోక్, ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్, అంజిరెడ్డి, శ్రీను వాస్, మచ్చగిరి, నాగరాజు, నరహరి, శ్యామ్, బాల గంగాధర్, మధు, స్వామి పాల్గొన్నారు.

చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మత్స్యకార్మికులు

రామన్నపేట: రామన్నపేట పెద్దచెరువును కబ్జా చేసిన వారిపై అధికారులు చట్టపరమైన చర్య తీసు కోవాలని కోరుతూ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కందుల హన్మంత్ డిమాండ్ చేశారు. చెరువు ఆక్రమణలను అరికట్టాలని డిమాం డ్ చేస్తూ రామన్నపేట మత్స్యకారులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకు హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, డైరెక్టర్లు కందుల శ్రీను, రేపాక రాజు, యాట ఇస్తారి, సాదుల యాదగిరి, బచ్చ రాములు, కందుల హరీష్, జినుకల చినమల్లయ్య, మహిళా సొసైటీ కార్యదర్శి కందుల కలమ్మ, పద్మ, పోచమ్మ, అన సూయ, లక్ష్మీ, బోళ్ల వెంకన్న, మణికంఠ, సైదులు, మణి, శ్రీకాంత్, సత్తయ్య వెంకటేశం, సత్తమ్మ తదిత రులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చర్యలు



మోటకొండూర్ : కాటేపల్లిలో విత్తన దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు



అడ్డగూడూరు : స్టాక్ రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

మోటకొండూర్: నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని జిల్లా అంతర్గత విత్తన టీమ్ అధికారి ఎంఏఓ పావని అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు కాటేపల్లి, ముత్తిరెడ్డిగూ డెం గ్రామాల్లోని విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల స్టాక్ రికార్డులను పరిశీలించారు. రైతులు లైసెన్స్ ఉన్న దుకా ణాదారుల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, ఏఎస్ఐ నష్రుద్ అలీ, నరేందర్ గుప్త, మధు, రాములు, అనిల్ గుప్త, నగేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఏడీఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో తనిఖీలు నిర్వహించారు. ఆర్.ఎస్ .ఎస్ ఫామ్ హబ్స్ దుకాణంలో విత్తనా సంచిపైన పూర్తి తేదీ వేయకుండా అమ్మకం చేస్తున్నార ఆ వరి విత్తనాల అమ్మకాన్ని నిలిపివేయాలని దుకాణదారులను హెచ్చరించారు. స్టాక్ బోర్డును ప్రతి రోజు అప్‌డేట్ చేయాలన్నారు. ఎరువులు, విత్తనాలు అధిక ధర లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఏఓ అరుణకుమారి, వ్యవసాయ శాఖ సిబ్బం ది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు అందజేత



భూదాన్‌పోచంపల్లి : పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి



అడ్డగూడూరు: యూనిఫామ్ అందజేస్తున్న ఏపీఎం వెంకటేశ్వర్లు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు సోమవారం ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 14,650 పాఠ్య పుస్తకాలు(95శాతం) వచ్చాయని తెలిపారు. బడి బాటకు మంచి స్పందన వస్తుందని తెలిపారు. బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు 75శాతం పూర్తయ్యాయన్నారు. ఈ నెల 14న మండలంలో ఎంపిక చేసిన పాఠశాలలో ప్రజాప్రతినిధులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, ఎంఆర్‌సీలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలో ని ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు అందజేయనున్న యూ నిఫామ్‌ను ఏపీఎం వెంకటేశ్వర్లు సోమవారం పా ఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజన్, శ్రీని వాస్, ప్రసాద్, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న టీయూడబ్ల్యూజే నాయకులు

భువనగిరిటౌన్ : జర్నలిస్టుల సమస్యలను ప్రభు త్వం పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం అన్నారు. సోమవారం భువనగిరిలో జరిగిన టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయిం చాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో రాయితీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈ నెల 19, 20వ తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెలిమినేటి జహంగీర్, పాశం నవీన్, ఆరే కుమార్, బాలకృష్ణ, శేఖర్ రెడ్డి, సైమన్, బైరీ విశ్వనాథం, ఎం మల్లేశం, ఎండీ జమా లుద్దీన్, సతీష్, సురేష్ , నరసింహాచారి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : సమస్యలు చెప్పడానికి వచ్చిన తమపై దురుసుగా ప్రవర్తించిన భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డిపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు చల్లగురుగుల రఘుబాబు డిమాండ్ చేశారు. సోమ వారం ప్రజాపాలనలో దరఖాస్తు ఇవ్వడం కోసం కార్యాలయానికి వచ్చిన వారిపై మున్సిపల్ కమిష నర్ దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతోనే పేదలకు ప్రభుత్వ పథకా లు అందడం లేదన్నారు.

మున్సిపల్ కమిషనర్ వివరణ

ప్రజాపాలన దరఖాస్తులు ఇన్‌వార్డులో ఇచ్చి వెళ్లా లని సూచించానన్నారు. ప్రజల నుంచి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం కోసం వచ్చినట్లు ఆయన నాకు చెప్పలేదని తెలి పారు. ప్రతి రోజు ప్రజలతో ఉండే మేము ఎవ రితోనూ దురుసుగా ప్రవర్తించమన్నారు. ప్రజల వినతులు స్వీకరణ కోసం 24గంటలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరిటౌన్ : ప్రజా పాలనలో తీసుకున్న దర ఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాత మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్ , రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాడూరు భిక్ష పతి, గుండబోయిన సురేష్ యాదవ్, సిరిపంగ సుభాష్ , హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య



యాదగిరిగుట్ట రూరల్: చిన్నకందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చిన్నకందుకూరు ప్రధానోపాధ్యాయులు లిక్కి జా నకి అన్నారు. మండలంలోని చిన్నకందుకూరు జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రామం లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

బీబీనగర్ : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా కమ్యూనిటీ మొబిలేషన్ అధికారి పెసరు లిం గారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు. పాఠశాల వయస్సు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధా నోపాధ్యాయులు బి.వెంకట్‌నర్సింహరెడ్డి, ఐఆర్ పికె సుజాత, ఉపాధ్యాయురాలు గ్రాస్ పాలిన, సీఆర్‌పీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చేపట్టిన బడిబాట కార్యక్రమం కొనసా గుతుంది. సోమవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో, తిమ్మాపురం, రాయిపల్లి, సర్వేపల్లి, మొరిపిరాల గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట ను నిర్వహించారు. విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవిందరాయిడు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇంటింటా తిరిగి పాఠశాలకు వచ్చే విద్యా ర్థుల పేర్లను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు కల్పించే వసతులను విద్యా ర్థుల తల్లిదండ్రులకు వివరించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అం దజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, అచ్చయ్య, బ్రహ్మాచారి, కవిత, ప్రేమ లత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

మోటకొండూర్: ప్రభుత్వ పాఠశాలల బలోపే తానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో వైవీ దానయ్య, భూమం డ్ల సత్యనారాయణ, కొరటికంటి వినోద్ గౌడ్, గడ సంతల మధుసూదన్, ఉమాభారతి, సుదర్శన్, వెంకటేశ్వర్లు, భవ్యశ్రీ, శ్రీను పాల్గొన్నారు.



బీబీనగర్ : అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మొబిలైజేషన్ అధికారి లింగా రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : బడిబాటలో విద్యార్థుల పేర్లు నమోదు చేసుకొంటున్న ఉపాధ్యాయులు



మోటకొండూర్ : బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



బొమ్మలరామారం : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మైలారం జంగయ్య

బొమ్మలరామారం : ఆర్థిక మోసాలపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ప్రజా సంఘాల జేఏసీ మం డల కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. మండ లంలోని రంగాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత మండల కో ఆర్డినేటర్ ఎలబోయిన విశ్వనాద్‌తో కలసి సోమవారం గ్రామీణ ప్రజలకు ఆర్థిక మోసా లకు గురికాకుండా అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్ చెల్లిం పులు, సైబర్ క్రైమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎన్‌జీవో సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్య క్రమంలో యాదగిరి, నర్సింహ, మల్లేష్, భార్గవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

ఆత్మకూరు(ఎం): ప్రధానిగా నరేంద్రమోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం మం డల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరా జు కాశీనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇం ద్రారెడ్డి, నాయకులు బండారు సత్యనారాయణ, మేడి సాగర్, బూడిద నర్సింహ, లోడి వెంకటయ్య, సూర్య, రాగటి మత్స్యగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటాలు ఉధృతం చేస్తాం

భువనగిరి రూరల్ : భూ పోరాటాలు ఉధృతం చేస్తా మని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండలంలోని చీమలకొండూ ర్ గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు పల్లెర్ల భిక్షపతి సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెర్ల భిక్షపతి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీ ఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మం డల కార్యదర్శివర్గ సభ్యుడు పల్లెర్ల అంజయ్య, కొం డ అశోక్, సలివేరు లింగయ్య, పాండాల మైసయ్య, వడ్డెబోయిన వెంకటేశ్, బోడ అంజనేయులు, కూకుంట్ల కష్ణ, కల్లెం లక్ష్మీనర్సయ్య, రావుల పోశా లు, రావుల కిష్టయ్య, పల్లెర్ల వినోద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రా మానికి చెందిన చీదరకంటి మైసయ్య(70) అనారోగ్యంతో మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ డివిడెంట్ ఫండ్ నుంచి మృతుడి కుటుం బానికి సోమవారం రూ.30 వేల ఆర్థికసాయాన్ని చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బూరి మహేందర్, సీఈఓ దంతూరి నర్సింహ, నల్లమాస రాములు, గుర్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

భువనగిరిటౌన్ : నీట్ పేపర్ లీకేజీపై విచారణ జర పాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాం తికుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువ డుతున్న సమగ్ర విచారణ జరిపించాలన్నారు. తక్ష ణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.


విద్యార్థినికి అభినందన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన టి. పూజ ఐఐటీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 4517 ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా పూజను తల్లిదండ్రులు టి. ఉప్పలయ్యఅరుణ, పలువురు అభినందించారు.

కోడ్ ముగిసినా.. తొలగని ముసుగు



ముక్తాపూర్‌లో రాజకీయ నాయకుల విగ్రహాలపై ఇంకా తీయని ముసుగు



పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినా పట్టణంలో కొన్ని విగ్రహాలకు వేసిన ముసుగులు ఇంకా తొలగించలేదు. మా ర్చి 16న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో అధికా రులు జాతీయ, రాజకీయ నాయకుల విగ్ర హాలు, శిలాఫలకాలపై ముసుగులు తొడిగారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 8 సాయంత్రం వరకు మాత్రమే ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అయితే కోడ్ ముగిసి రెండు రోజులవుతున్న మున్సిపాలిటీతో పాటు మండ లంలోని పలు గ్రామాల్లో విగ్రహాలతో పాటు అభివృద్ధి పనుల శిలాఫలకాలపై తొడిగిన ముసుగు తొలగించకపోవడం గమనార్హం.